విశాలాంధ్ర
కృష్ణా జిల్లా

మహిళలపై దాడులు నియంత్రించాలి

మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మల్లు పెద్ది రత్నకుమారి

విశాలాంధ్ర-చల్లపల్లి : దేశంలో మహిళలపై జరుగుతున్న దాడులను నియంత్రించాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మల్లుపెద్ది రత్నకుమారి కోరారు. 77వ స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా మహిళలపై జరుగుతున్న హింసను వ్యతిరేకిస్తూ స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతత్వం, హింసలేని జీవితం మహిళలకు కావాలని కోరుతూ మండల పరిధిలోని వక్కలగడ్డ గ్రామంలో గాంధీ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు నేటికీ మహిళలు హింసకు గురవుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. మహిళలకు స్వేచ్ఛ, సమానత్వం కరువైందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వల్లూరి ఉమా, కమలా నెహ్రూ మహిళా మండలి అధ్యక్ష కార్యదర్శులు హనుమానుల రాణికుమారి, మైనేని కమల, మహిళా సమాఖ్య నాయకులు దాసరి సుభద్ర దేవి, జి.అరుణ, శివ సూర్యభాస్కరమ్మ, సిహెచ్ రత్నకుమారి, నాగేంద్రమ్మ, రాధిక, స్వరూప, మాధవి, లావణ్య, లక్ష్మీ, శిరీష, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

ప్రచారజాత బస్సుయాత్రను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి పథంలో కుంటిపడిందని దీన్ని తిప్పుకొట్టేందుకు సిద్ధం కావాలని సీపీఐ జిల్లా ఇన్‌ఛార్జి కార్యదర్శి తాటిపర్తి తాతయ్య పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక మోదుమూడి శ్రీహరిరావు భవనంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నాలుగు సంవత్సరాల మూడు నెలల గడుస్తున్నప్పటికీ పేదల సొంతింటి కల కలగానే మిగిలిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అప్పు రూ.10 లక్షల కోట్లకు చేరిందని, అభివృద్ధి మాత్రం జీరోగా ఉందని ఆర్థిక వేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని, ఈ విషయం జగన్ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆయన వెల్లడించారు. సీపీఐ ప్రచారజాత బస్సుయాత్ర ఈనెల 17న విశాఖపట్నంలో ప్రారంభం అవుతుందని జాత బస్సుయాత్ర జయప్రదం చేయాలని ఆయన కోరారు. సీపీఐ నాయకులు మోదుమూడి రామారావు మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చేది గోరంత దోచేది కొండంతగా ఈ రాష్ట్ర ప్రభుత్వం వ్యవహారం ఉందని, జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత 8 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి సర్‌చార్జీ అని, ఇంధన సర్దుబాటుచార్జీ అని, కస్టమర్ ఛార్జీలని పేర్లతో రూ.50 వేల కోట్ల కరెంటు ఛార్జీలు గుదిబండగా ప్రజలపై మోపిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి లింగం ఫిలిప్ మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ కరణను విరమించుకొని, ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఐ నాయకులు యర్రంశెట్టి ఈశ్వరరావు, మోదుమూడి నాగరాజు, తురక లక్ష్మయ్య, ఏఐటీయూసీ పట్టణ ఉపాధ్యక్షులు ఒంటిపులి లక్ష్మణరావు (ఓఎల్‌రావు), మహిళా సమాఖ్య నాయకురాలు ఓడుగు రత్నకుమారి, జి.దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

కోసూరులో 'భవిష్యత్తుకు గ్యారంటీ'

విశాలాంధ్ర-కూచిపూడి : తెలుగుదేశం పార్టీ ప్రకటించిన భవిష్యత్తుకు గ్యారెంటీ మినీ మానిఫెస్టోపై పామర్రు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్తవర్ల కుమార్ రాజా మొవ్వ మండలం కోసూరులో రెండవ రోజైన మంగళవారం సాయంత్రం స్థానిక నాయకులతో కలిసిఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు లింగమనేని రామలింగేశ్వరరావు, కోసూరు గ్రామ పార్టీ అధ్యక్షులు దేవినేని రమేష్, చౌటపల్లి వాసు, తుమ్మల రాజ, చిందా కృష్ణం రాజు, మండల కార్యదర్శి వీరంకి తులసి దాసు , క్లస్టర్ ఇంచార్జ్ యార్లగడ్డ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సీపీఐ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

విశాలాంధ్ర-మచిలీపట్నం : 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు స్థానిక సీపీఐ కార్యాలయంలో మంగళవారం సీపీఐ జిల్లా ఇన్‌ఛార్జి కార్యదర్శి తాడిపత్రి తాతయ్య జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాల పూర్తయినప్పటికీ స్వాతంత్ర్య ఫలాలు ఇంకా ప్రజలకు పూర్తిస్థాయిలో అందలేదని ఆయన అన్నారు. నేడు మనదేశంలో ఆర్థిక వ్యవస్థ బాగోలేదని మన హక్కుల ఉల్లంఘన ఇంకా జరుగుతూనే ఉందని, ఇప్పుడైతే అవినీతి లంచం లేకుండా పోతుందో అప్పుడు ప్రజలకు నిజమైన స్వాతంత్ర్య ఫలాలు అందినట్లు అవుతుందని ఆయన అన్నారు. ఇంకా మన భారతదేశంలో దరిద్రం విలయ తాండవం చేస్తోందని మన రాజ్యాంగంలోని హక్కులు ఏ విధంగా ను ఉపయోగపడటం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు మోదుమూడి రామారావు, నియోజకవర్గ కార్యదర్శి లింగం ఫిలిప్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కరపాటి సత్యనారాయణ, నాయకులు యర్రంశెట్టి ఈశ్వరరావు, ఏఐటీయూసీ పట్టణ ఉపాధ్యక్షులు ఒంటిపులి లక్ష్మణరావు (ఓఎల్‌రావు) తదితరులు పాల్గొన్నారు.

కూచిపూడిలో...

మొవ్వ మండలం కూచిపూడి పెదపూడి సెంటర్లోని చలసాని కాంచనరావు సీపీఐ కార్యాలయంలో మంగళవారం 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. సీపీఐ పామర్రు నియోజకవర్గ కార్యదర్శి చెరుకు శ్రీనివాసరావు పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ సమితి ఆహ్వాన కమిటీ సభ్యులు, పామర్రు నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు, కృష్ణాజిల్లా చేనేత కార్మిక సంఘఅధ్యక్షులు కోదాటి నారాయణ రావు జాతీయ పతాకాన్ని ఎగురవేసి స్వాతంత్ర దినోత్సవాన్ని గురించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పామర్రు నియోజకవర్గ సహాయ కార్యదర్శి, నియోజకవర్గ వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి చందోలు నాగేశ్వరరావు, కూచిపూడి గ్రామశాఖ కార్యదర్శి కొండా నాగేశ్వరరావు, సీపీఐ సానుభూతి పరులు కౌతవరపు సుబ్బారావు, బోలెం శివ తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.

పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు

జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆర్కే రోజా

విశాలాంధ్ర-మచిలీపట్నం : స్థానిక పోలీస్ కవాతు మైదానంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం జిల్లా యంత్రాంగం ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించింది. రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన అభ్యుదయ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జ్‌మంత్రి ఆర్కే రోజా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కలెక్టర్ పి రాజాబాబు, ఎస్పీ పి జాషువా, ప్రజాప్రతినిధులతో కలసి మంత్రి జాతీయ జెండా ఎగురవేసి పోలీసు గౌరవ వందనం స్వీకరించి, పోలీస్ కవాతు పరిశీలించారు. జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు జిల్లా ఇన్చార్జ్ మంత్రి వివరించారు. కుల మత ప్రాంతాల పార్టీలకతీతంగా అర్హత ప్రామాణికంగా నవరత్నాల పేరుతో ప్రభుత్వం పేదలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తోందన్నారు దేశమంతా మన రాష్ట్రం వైపే చూసే విధంగా అన్ని వర్గాల సంక్షేమం కోసం విప్లవాత్మకమైన పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ సేవలందించిన జిల్లా అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ వేడుకల్లో జిల్లా పరిషత్ చైర్పర్సన్ శ్రీమతి ఉప్పాల హారిక, పామర్రు ఎమ్మెల్యే అనిల్ కుమార్, జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, అడిషనల్ ఆర్. శ్రీ హరిబాబు, డి ఆర్‌ఓ ఎం.వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో ...

అధికారుల సమష్టి కృషితో కృష్ణాజిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నిలపడం పట్ల కలెక్టర్ పి. రాజాబాబు పలు శాఖల అధికారులను ప్రశంసించారు. మంగళవారం 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కలెక్టరేట్‌లో జాతీయ జెండాను కలెక్టర్ ఎగరవేశారు. అనంతరం పోలీసుల గౌరవవందనం స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గతంలో మన దేశాన్ని పాలించిన పరాయి దేశస్థులు భారతీయుల పట్ల ఎంతో చులకన భావం కలిగి ఉండే వారిని మనకు స్వతంత్రంగా పరిపాలించుకునే సత్తా లేదని హేళన చేసేవారన్నారు. జిల్లా కలెక్టర్ పి రాజబాబు, జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజీత సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వర్లు, అడ్మినిస్ట్రేటివ్ అధికారిణి ఏ ఎస్ ఎన్ రాధిక, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ డిఐపిఆర్‌ఓ వెంకటేశ్వర ప్రసాద్ తో కలిసి కలెక్టరేట్ ప్రాంగణంలో గల తెలుగు తల్లి విగ్రహానికి పూలమాలలు సమర్పించారు.

ఐక్యతతో గ్రామాల అభివృద్ధి : మంత్రి రోజా

విశాలాంధ్ర-పమిడిముక్కల: గ్రామాల అభివృద్ధికి ఐకమత్య కృషియే మూలమని దేశం భక్తి చాటేందుకు విద్యార్థులు కృషి చెయ్యాలని పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా అన్నారు. మంగళవారం తాడంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నా భూమి నా దేశం శిలాఫలకా ఆవిష్కరణ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కైలే, జిల్లా పరిషత్ చైర్మన్ ఉప్పాల హారిక జెడ్పీటీసీ యేనుగ వెంకట కుమారి హెచ్ఎం మంత్రికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి రోజా మాట్లాడుతూ దేశనాయకులు త్యాగాల ఫలితమే ఈనాడు మనం స్వేచ్ఛా గా మాట్లాడుతున్నామని అలాగే విద్యార్థులు కూడా కష్టం గా కుండా ఇష్టం గా చదవాలని హితవు పలికారు. జిల్లా పరిషత్ చైర్మన్ ఉప్పాల హారిక మాట్లాడుతూ ప్రభుత్వం పథకాలు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ జిల్లా కలెక్టర్ రాజబాబు జెడ్పీటీసీ యేనుగ వెంకట రమణ కుమారి పలువురు నాయకులు ప్రసంగించారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు సర్పంచ్ జంపాన ధనలక్ష్మి యంపిటిసి కూచిపూడి శ్రీలక్ష్మి కంభపు రాంబాబు యంపిపి కాసాని వేద సుప్రజ వైఎస్ యంపిపి కొడమంచిలి మహేష్ గంజాల సీతారామయ్య వైసిపి నాయకులు యేనుగ మస్తాన్ రావు శొంఠి వెంకటేశ్వరరావు ప్రధానోపాధ్యాయులు వై.శివ నాగ ప్రసాద్ వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కూచిపూడిలో భారీవర్షం

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వమండలంలో మంగళవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ప్రశాంతంగా ఉన్న వాతావరణం ఆకస్మికంగా మారిపోయి పిడుగులతో కూడిన వర్షం కుండపోతగా కురిసింది.

గుడివాడ సైక్లింగ్ క్లబ్ ఆధ్వర్యంలో 76 కిలోమీటర్ల సైకిల్ రైడ్

విశాలాంధ్ర-గుడివాడ : స్వాతంత్ర దినోత్సవాన్ని పరిష్కరించుకొని మంగళవారం గుడివాడ సైకిల్ క్లబ్ ఆధ్వర్యంలో 76 కిలోమీటర్ల సైకిల్ రైడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులు మాగంటి శ్రీనివాసరావు, పొట్లూరి వంశీ, పుట్టగుంట సతీష్‌లు మాట్లాడుతూ స్థానిక నెహ్రూసెంటర్ నుండి ప్రారంభమైన సైకిల్ రైడ్ నియోజకవర్గం మొత్తం 76 కిలోమీటర్లు కొనసాగుతుందన్నారు. ప్రతి గ్రామంలో తిరిగి అందరికీ ఆరోగ్యం, వ్యాయామం పట్ల అవగాహన కలిగించేలా కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందన్నారు. 40మంది సభ్యులతో నేడు స్వాతంత్ర దినోత్సవ పురష్కరిచుకుని రైడ్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ సైకిల్ రైడ్‌లో సభ్యులు గంటా సురేష్, రావి శ్రీహర్షచౌదరి, తదితరులు పాల్గొన్నారు.

కేడీ రోడ్డు ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఇటీవల అభివృద్ధి చేసిన వన్ టౌన్ లోని కేటీ రోడ్డును ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అధికార పార్టీ ఆధీనంలో కేటీ రోడ్డు.. అంబులెన్స్ కు తప్పని కష్టాలు

కేటీ రోడ్డు ప్రారంభం, వెలంపల్లి జన్మదిన వేడుకల పేరుతో మంగళవారం ఉదయం నుంచే కేటీ రోడ్డు నుంచి పంజా సెంటర్ వరకు అధికారిక పార్టీ నేతలు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. రోడ్లను మూసివేసి నెహ్రూ బొమ్మ సెంటర్ లో ఒక భారీ స్టేజీ, పంజా సెంటర్ లో మరో భారీ స్టేజీ నిర్మించారు. దీంతో ఉదయం నుంచి రాత్రి వరకు వాహన చోదకులు, వన్ టౌన్ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. చివరికి అంబులెన్స్ సైతం నెహ్రూ బొమ్మ సెంటర్‌లో ట్రాఫిక్‌లో చిక్కుకుని చాలాసేపు కదల్లేకపోయింది. చివరికి ట్రాఫిక్ పోలీసులు వచ్చి అతి కష్టం మీద అంబులెన్స్‌ను అక్కడి నుంచి పంపాల్సి వచ్చింది. దీంతో ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

చీరలు కావాలా... రేపు ఇంటి వద్దకు రండి

ట్రాఫిక్‌లో చిక్కుకున్న అంబులెన్స్

వెలంపల్లి పుట్టిన రోజు సందర్భంగా పంజాసెంటర్‌లో నిర్వహించిన వేడుకల్లో చీరల పంపిణీ చేస్తామని నిర్వాహకులు ప్రకటించారు. దీంతో సుమారు 1500 మంది వరకు పేద మహిళలు అక్కడి రావడంతో కొందరికి ఇక్కడ ఇస్తామని, మిగిలి వారికి తర్వాత ఇస్తామని చెప్పారు.దీంతో పేద మహిళలు చీరల కోసం ఎగబడటంతో అసలు చీరలు పంపిణీ చేయకుండా నిలిపివేశారు. చీరలు కావాల్సినవారు బుధవారం వెలంపల్లి ఇంటి వద్దకు రావాలని ప్రకటించి చేతులు దులిపేసుకున్నారు. అయితే ఈ కార్యక్రమానికి జన సమీకరణ కోసమే చీరల పంపిణీ డ్రామా ఆడారని పలువురు మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

అవార్డు అందుకున్న సూర్యనారాయణ

విశాలాంధ్ర-మచిలీపట్నం : 77 వ స్వతంత్ర దినోత్సవం పురస్కరించుకొని జిల్లాలో అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపిన అధికారి జీవివి సూర్యనారాయణ కు మంగళవారం స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో జిల్లా ఇన్చార్జ్ మంత్రి ఆర్కే రోజా చేతులమీదుగా అవార్డు అందుకున్నారు.

డివిజన్ ఆదాయంలో అగ్రగామిగా -డీఆర్ఎం

విశాలాంధ్ర-విజయవాడ(గాంధీనగర్) : రైల్వే సిబ్బంది అంకితభావం, సమన్వయం కృషితో విజయవాడ డివిజన్ ఆదాయంలో అగ్రగామిగా ఉందని విజయవాడ డివిజనల్ రైల్వే మేనేజర్ నరేంద్ర ఎ పాటిల్ తెలిపారు. 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఆర్పీఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం రైల్వే స్టేడియంలో ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను ఆవిష్కరించిన డీఆర్ఎం అనంతరం డివిజన్‌లోని సీనియర్ డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్ వల్లేశ్వర బి తోకల తో కలిసి ఆర్పీఎఫ్ గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఏడిఆర్ఎం(మౌలిక సదుపాయాలు) డి.శ్రీనివాసరావు, ఏడిఆర్ఎం(అపరేషన్స్) ఎం.శ్రీకాంత్, రైల్వే ఎస్పీ రైల్వేఉమెన్స్ అర్గనైజింగ్ విజయవాడ అధ్యక్షురాలు డాక్టర్ వర్షా పాటిల్, ఎసిఎంఎస్ డాక్టర్ శారద,సీనియర్ డిసిఎం రాంబాబు వావిలపల్లి ,సీనియర్ డిఎమ్ఈ ఎం.రవికిరణ్, ఆర్.సి సాహు, డి.నరేంద్రవర్మ, ఎస్.వరుణ్‌బాబు, టి.సురేష్‌బాబు, పివి.రమణరావు, ఎమ్.బాలమురళీధర్, ఎమ్‌డి.అలీఖాన్,కె.శ్రీధర్,పిఆర్‌ఓ నుస్రత్ ఎం.మందూప్కర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

నగర వీధుల్లో శకటాల ప్రదర్శన

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు అభివృద్ధి, సంక్షేమ రంగాలపై వివిధ ప్రభుత్వ శాఖల అలంకృత శకటాల ప్రదర్శన ప్రజలను ఆకట్టుకున్నాయి. స్థానిక ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో మంగళవారం 77వ రాష్ట్ర స్థాయి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో గ్రామ, వార్డు సచివాలయం, వ్యవసాయ, పశుసంవర్థక, పాఠశాల విద్యా-సమగ్ర శిక్షా, డా.వైఎస్సార్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్, వైద్య ఆరోగ్య, గ్రామీణ పేదరిక నిర్మూలనా సంస్థ, మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమం, రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ, సంక్షేమం, అటవీ, పరిశ్రమలు, రెవెన్యూ శాఖలకు చెందిన 13 శకటాలను ప్రదర్శించిన అనంతరం నగర ప్రజలు తిలకించేలా స్టేడియం నుండి బందర్‌రోడ్డు మీదుగా బెంజ్‌సర్కిల్, రామవరప్పాడురింగ్ రోడ్, గుణదల, విజయ టాకీస్ సెంటర్, పాతబస్ స్టాండ్, పోలీస్ కంట్రోల్ రూమ్, బందర్ లాకులు, బీసెంట్ రోడ్డు కలెక్టర్ ఆఫీస్ మీదుగా అలంకృత శకటాలు తిరిగి ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంకు చేరుకున్నాయి.

వీఆర్ఏ, వలంటీర్ కుటుంబాలను ఎమ్మెల్యే పరామర్శ

విశాలాంధ్ర-కంచికచర్ల: మండలంలోని పరిటాల గ్రామంలో యద్దనపూడి అక్కారావు (39) చింతలపాడు వి.ఆర్.ఓ.గా విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో మృతి చెందడంతో మంగళవారం ఆయన భౌతికకాయాన్ని సందర్శించి, పూలమాలలు వేసి నివాళులు అర్పించిన శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు. అనంతరం అదే గ్రాములో వాలంటీర్ గా విధులు నిర్వహిస్తున్న కృష్ణ (32) గుండెపోటుతో అకస్మాత్తుగా మృతి చెందడంతో ఆయన భౌతికకాయాన్ని సందర్శించి, పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు, ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

జోరుగా మద్యం, మాంసం విక్రయాలు

విశాలాంధ్ర-ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం మండల వ్యాప్తంగా జోరుగా మద్యం మాంసం విక్రయాలు సాగాయి. అయినా అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడలేదు. స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మాంసపు విక్రయాలకు అనుమతి లేకున్నా మాంసపు విక్రయాలు మాత్రం ఏ మాత్రం ఆగలేదు. అన్ని రెస్టారెంట్లలో బిర్యాని తో సహా అన్ని రకాల మాంసపు భోజనాలు హెూరెత్తించాయి. స్వాతంత్ర దినోత్సవానికి ముందు రోజే అన్ని గ్రామాలలోని బెల్ట్ షాపుల నిర్వాహకులు మద్యం సిద్ధం చేసుకున్నారు. అయినా ఎక్సైజ్ డిపార్టెంట్ వారు కూడా ఎక్కడ కేసులు నమోదు చేసిన దాఖలాలు లేవు. మండలంలోని ఒక విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ కు మాంసపు విక్రయాలపై సమాచారం ఇచ్చినా, నాకేం సంబంధం సెక్రెటరీ కి తెలియజేయండి అని చెప్పడం కొసమెరుపు. ఏదేమైనా ఇబ్రహీంపట్నం మండల వ్యాప్తంగా అధికారులు ఎవరూ పట్టించుకోకపోవడంతో అనేక విమర్శలకు తావిచ్చింది.

ప్రెస్‌క్లబ్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-విజయవాడ(గాంధీనగర్) : ఏపీయూడబ్ల్యూజే విజయవాడ యూనిట్ ఆధ్వర్యంలో ప్రెస్‌క్లబ్ వద్ద 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందుజనార్ధన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత 77వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత రాజ్యాంగ విలువలను పరిరక్షించడం పాత్రికేయులుగా మనందరి కర్తవ్యం కర్తవ్యమన్నారు. పాలకులు పత్రికాస్వేచ్ఛను కాపాడాలని పిలుపునిచ్చారు. పాత్రికేయులు స్వాతంత్ర దినోత్సవ లక్ష్యాలను ప్రజలకు చేరవేసే విధంగా కృషి చేయాలన్నారు. తొలుత విజయవాడ అర్బన్ అధ్యక్షులు చావా రవి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కంచల జయరాజ్, విజయవాడ యూనిట్ కార్యదర్శి కొండా రాజేశ్వరరావు, ప్రెస్‌క్లబ్ కార్యదర్శి ఆర్ వసంత్, సామ్నా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి, ఐజేయూ కౌన్సిల్ సభ్యులు షేక్ బాబు, ఎస్ సాంబశివరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దారం వెంకటేశ్వరరావు, జి.రామారావు, దాసరి నాగరాజు, విజయవాడ యూనియన్ కమిటీ నేతలు మురళీకృష్ణ, సుబ్బారావు, శివరామకృష్ణ, రఘు, శర్మ, మిమిక్రీ కళాకారులు సిల్వర్ స్టార్, జర్నలిస్టులు, పాల్గొన్నారు.

IN THE COURT OF THE HONBLE II ADDITIONAL DISTRICT JUDGE, MEDCHAL MALKAJGIRI DISTRICT, AT MEDCHAL
OS NO. 693 OF 2022

Between:

Rajaram Enterprises .... **Plaintiff**

And

Smt.D.Mahalakshmi and others .... **Defendants**

To,

DEFENDANT No.1 : 1) Smt. D. Mahalakshmi, W/o. Late D.Amarendra Babu, Aged about 78 years, Occ: House Wife, R/o.D.No.17-2, Kanuru, Penamalur Mandal, Krishna District, Andhra Pradesh.

DEFENDANT No.2 : 2) Sri D.Krishna Mohan, S/o.LateD.AmarendraBabu Aged about 63 years, Occ: Business, R/o.D.No.17-2 Kanuru, Penamalur Mandal, Krishna District, Andhra Pradesh.

DEFENDANT No.3 : 3) Smt. Duggirala Vijaya Vani, W/o.Late D.SudhindraBabu, aged about 68 years, Occ: House Wife, . R/o.Door No.17-2, Kanuru, Penamaluru Mandal Krishna District, Andhra Pradesh.

DEFENDANT No.4 : 4) Sri D.LeelaYugandhar Babu, S/o,Late D.Sudhindra Babu, aged about 52 years, Occ: Business, R/o. D.No.17-2, Kanuru, Penamaluru Mandal, Krishna District, Andhra Pradesh representing

(a) Smt. D. Mahalakshmi, W/o.LateD.AmarendraBabu, Aged about 78 years, Occ: House Wife, R/o.D.No.17-2, Kanuru, Penamalur Mandal, Krishna District, Andhra Pradesh.

(b) Sri D.Krishna Mohan, S/o.LateD.AmarendraBabu, Aged about 63 years, Occ: Business, R/o.D.No.17-2,Kanuru, Penamalur Mandal, Krishna District, Andhra Pradesh and

(c) Smt. Duggirala Vijaya Vani, W/o.LateD.SudhindraBabu, aged about 68 years, Occ: House Wife, R/o.Door No.17-2, Kanuru, Penamaluru Mandal Krishna District, Andhra Pradesh.

DEFENDANT No.5: 5) Sri D.Leela Yugandhar Babu, S/o.Late D.SudhindraBabu, aged about 52 years, Occ: Business, R/o. D.No.17-2, Kanuru, Penamaluru Mandal, Krishna District, Andhra Pradesh.

Please take notice that the plaintiff filed the suit for specific performance of Agreement of sale dated 29-12-2006 and continuing registered agreement of sale dated 24.01.2008against you and the same is posted for your appearance on **29-08-2023** before the Hon'ble II Additional District Judge, MedchalMalkajgiri District, at Medchal. You are hereby called upon to appear on the said date in person or through your advocate. Failing which matter will be heard and decided in your absence.

// BY ORDER OF THE HON'BLE COURT//

Sd/-
P. Raghavendra Rao
(AP 1191/1995)
S. Satish Kumar, Advocates
H.No.29-1502/3/3/1F, Road No.1,
West Kakatiya Nagar, Neredmet, Secunderabad.
Mobile: 9848484037, 98491 30515

SESHADRI RAO
GUDLAVALLERU ENGINEERING COLLEGE
Seshadri Rao Knowledge Village, GUDLAVALLERU - 521 356, Krishna District, A.P.
Ph: 08674-273737/273888, Fax No.08674-273957
Sponsored by AANM & VVRSR Educational Society, Gudlavalleru
(A Non-Minority private unaided Institutions)

Notification for Admission into 1st B.Tech under Category B - NRI seats for Academic Year 2023-24

Applications for admission into **1st Year** of the following **B.Tech** courses under **Category B - NRI seats** may be obtained from the college office or downloaded from the college website **www.gecgudlavalleru.ac.in** on or before **21-08-2023**

Category B - NRI Seats:
CE-9, EEE-18, ME-9, ECE-36, CSE-36, IT-36, AI&DS-27, IoT-18, CSE(AI&ML)-18

Filled in applications along with copies of relevant certificates should be submitted in the college office on or before **21-08-2023** by paying the registration fee of Rs.2,000/- in the form of cash or D.D. The eligibility and admission will be as per the Government Orders. Annual Tuition Fee is **$5000 (Five Thousand Dollars)**. The merit list will be placed on college Notice Boards & Website on **22-08-2023**. For other information visit the college website.

SRGEC/Advt/2023, dt.16-08-2023 | Secretary & Correspondent

రెడ్డిగూడెం, విజయవాడ బహిరంగ సభలకు తరలిరండి

విశాలాంధ్ర-విజయవాడ : దేశాన్ని పాడుకుందాం- రాష్ట్రాన్ని రక్షించుకుందామనే లక్ష్యంతో సీపీఐ తలపెట్టిన బస్సుయాత్ర సందర్భంగా రెడ్డిగూడెం, విజయవాడలలో జరిగే బహిరంగ సభలకు ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి సీహెచ్. కోటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. విజయవాడ దాసరి భవన్‌లో బస్సు యాత్రకు సంబంధించిన పోస్టర్‌ను మంగళవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 17వ తేది నుండి సెప్టెంబరు 8వ తేది వరకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ సారధ్యంతో పార్టీ రాష్ట్ర నాయకుల బృందంతో నిర్వహించ తలపెట్టిన బస్సు యాత్ర ఈ నెల 24వ తేదిన ఎన్టీఆర్ జిల్లా రెడ్డిగూడెంలో ప్రవేశించి సాయంత్ర విజయవాడ చేరుకుంటుందని చెప్పారు. దేశం, రాష్ట్రం ఎదుర్కొంటున్న అత్యంత ప్రమాదకర పరస్థితులలో ప్రజలను చైతన్యం చేసేందుకు సీపీఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో నిర్వహించే ఈ బస్సు 24వ తేది ఉదయం 11 గంటలకు మైలవరం నియోజకవర్గం రెడ్డిగూడెంలోనూ, విజయవాడలో బహిరంగ సభలు నిర్వహించటం జరుగుతుందన్నారు. సీపీఐ ఎన్టీఆర్ జిల్లా డిప్యూటీ కార్యదర్శి దోనేపూడి శంకర్, విజయవాడ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావులు మాట్లాడుతూ మైలవరం, జి.కొండూరు, ఇబ్రహీపట్నం, మండల కేంద్రాల మీదుగా విజయవాడ వివిధ డివిజన్‌లో జరిగే రోడ్ షోలో కూడా ప్రజలు విరివిగా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు బుడ్డి రమేష్, నక్కా వీరభద్రరావు, ఏఐటీయూసీ నాయకులు మూలి సాంబశివరావు, ఏఐవైఎఫ్ నాయకులు పి.రాజేంద్రబాబు, ఏఐఎస్ఎఫ్ నాయకులు ఎం.సాయికుమార్ పాల్గొన్నారు.

వాడవాడలా పంద్రాగస్టు సంబరాలు

విశాలాంధ్ర-విజయవాడ : 77వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా విజయవాడ నగరంలో వాడవాడలా పంద్రాగస్టు సంబరాలు జరిగాయి. సీపీఐ ఆధ్వర్యంలో వివిధ డివిజన్‌లలో పార్టీ నాయకులు జాతీయజెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

సీపీఐ నగర సమితి ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో దాసరి భవన్ వద్ద జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఐ నగర సహాయ కార్యదర్శి నక్కా వీభద్రరావు, నగర కార్యదర్శివర్గ సభ్యులు కేవీ భాస్కరరావు, మూలి సాంబశివరావు, పంచదార్ల దుర్గాంబ, కార్యవర్గ సభ్యులు సంగుల పేరయ్య, తూనం వీరయ్య, కొడాలి ఆనందరావు,అప్పురబోతు రాము, లింగాబత్తుల శివకుమార్, ఓర్సు భారతి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.భార్గవ్, లంకా గోవిందరాజులు, ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి ఎం.సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

మొగల్రాజపురం బందులదొడ్డి సెంటర్ వద్ద సీపీఐ 6, 7 డివిజన్ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ 7వ డివిజన్ కార్యదర్శి పూసర్ల లక్ష్మణరావు, 6వ డివిజన్ సహాయకార్యదర్శి పందిరి సూకరాజు, 24వ డివిజన్ కార్యదర్శి ఎం.కరుణాకర్, 3వ డివిజన్ సహాయ కార్యదర్శి కొండేటి శ్రీనివాస్, స్థానిక పార్టీ నాయకులు బద్దా మాణిక్యం, పూసర్ల శ్రీనివాస్, బి.శాంత, ఎస్.వీరాంజనేయరాజు, జి.శివ, సీహెచ్.నానాజీ, మహిళా సమాఖ్య నాయకులు జి.సింహాచలం, బి.సత్యవతి, పి.కుమారి, కె.కాంతమ్మ, స్థానిక పెద్దలు విశ్రాంత బ్యాంక్ మేనేజర్ కెఎస్.రవికుమార్, దూపాటి ఆదాం, కత్తుల జాన్సన్, కత్తుల చిట్టిబాబు, వలపర్ల ప్రసాదరావు, కురగంటి బాబురావు, కాళ్ల శ్రీనివాసరావు, కాళ్ల అప్పలరాజు,కొల్లి రమణ తదితరులు పాల్గొన్నారు.

కృష్ణలంక 21వ డివిజన్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో సీపీఐ ఎన్టీఆర్ జిల్లా డిప్యూటీ కార్యదర్శి దోనేపూడి శంకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి మందలపు శ్రీనివాస్ పాల్గొన్నారు.

విజయవాడ ఆటోవర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బస్టాండ్, వస్త్రలత సెంటర్‌లలో నిర్వహించిన కార్యక్రమంలో సీపీఐ ఎన్టీఆర్ జిల్లా డిప్యూటీ కార్యదర్శి దోనేపూడి శంకర్ జాతీయ జెండా ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

ఐనాక్స్ సెంటర్ వద్ద సీపీఐ 36వ డివిజన్ శాఖ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో సీపీఐ నగర సహాయ కార్యదర్శి నక్క వీరభద్రరావు పతాకవిష్కరణ చేశారు. డివిజన్ సహాయ కార్యదర్శి గుర్రం జమలయ్య అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా దుంపల కిరణ్మయి పేదలకు చీరలు పంపిణీ, పిల్లలకు స్వీట్స్ చాక్లెట్స్ పంచారు. మందడి రామకృష్ణ వందన సమర్పణ చేశారు. కార్యక్రమంలో ఎం.వి కృష్ణయ్య, జడగం భాస్కర్ గజ్జల శ్రీనివాస్, పి.సాయి, మందడి సామ్రాజ్యం, కల్వకొల్లు భారతి, పి.సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

వాంబేకాలనీ హెచ్ బ్లాక్ వద్ద చలసాని వెంకట రత్నం ఆటో కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శివర్గ సభ్యులు కేవీ భాస్కరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎండీ షృూ ఖదీర్, అంజయ్య, కోశాధికారి ఆనంద్ ఆటో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మహనీయుల త్యాగాలను వృధా కానీయం

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్): భారత దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయుల ప్రాణ త్యాగాలను వృధా కానీయమని సీపీఐ నగర కార్యదర్శి వర్గ సభ్యురాలు పంచదార్ల దుర్గాంబ వెల్లడించారు. సీపీఐ 45వ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను రోటరీ నగర్ వద్ద సహాయ కార్యదర్శి అంజూరి సూరిబాబు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. అనంతరం డివిజన్ కార్యదర్శి ఉప్పలపాటి శివప్రసాద రాజు విద్యార్థులకు పుస్తకాలు, స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు కంచర్ల భార్గవ్, స్థానిక నాయకులు మన్నే ఏసు పాదం, సత్య లింగం, ప్రసాద్, నాయుడు, అవినాష్, పదాల తౌడమ్మ, అప్పికొండ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు సమిష్టి కృషి

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : స్వాతంత్రోద్యమ స్ఫూర్తితో సేవలందిస్తూ జిల్లాను అన్ని రంగాలో అగ్రగామిగా నిలిపేందుకు సమిష్టిగా కృషిచేసి జిల్లా అభివృద్ధిలో భాగస్వాములవుతున్న అధికారులు, ఉద్యోగులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని మంగళవారం నగరంలోని ఏఆర్ పోలీస్ గ్రౌండ్‌లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో కలెక్టర్, జేసీ డా.పీ.సంపత్ కుమార్, అడిషనల్ సీపీ ఎం.సత్తిబాబు, సబ్ కలెక్టర్ అదితిసింగ్, డీఆర్వో కే.మోహన్‌కుమార్ వివిధ శాఖల ద్వారా జిల్లాలో ఉత్తమ సేవలు అందిస్తున్న అధికారులు ఉద్యోగస్తులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి లబ్దిదారునికి చేరువ చేసి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల సాధనపై ప్రతి ఒక్కరూ ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లా అధికారులు, సిబ్బంది అందిస్తున్న సహకారం మరువలేనిదని, ఇదే స్ఫూర్తితో అభివృద్ధి పథంలో పయనించాలని పిలుపునిచ్చారు.

ప్రశంసా పత్రాలు అందుకున్న జిల్లా అధికారులు

విధి నిర్వాహణలో ఉత్తమ సేవలందించిన అధికారులు, ఉద్యోగులకు పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందజేశారు. ప్రశంసా పత్రాలు అందుకున్న వారిలో సబ్ కలెక్టర్ అదితిసింగ్, డీఆర్ఓ కే.మోహన్‌కుమార్, ఆర్డీవో ఎ.రవీంద్రరావు, డీపీఆర్వో ఎస్వీ.మోహన్‌రావు, డీఆర్‌డీఏ పీడీ కే.శ్రీనివాసరావు, డ్వామా పీడీ జే.సునీత, డీఇవో సీవీ.రేణుక, ఐసీడీఎస్ పీడీ జీ.ఉమాదేవి, హౌసింగ్ పీడీ రజినికుమారి, గ్రామ, వార్డు సచివాయాధికారి కే.అనురాధ, ఎయిడ్స్ కంట్రోల్ అధికారి జే.ఉషారాణి, గ్రౌండ్ వాటర్ డీడీ బీ.నాగరాజు, మైన్స్ డీడీ కే.సుబ్రమ్మణేశ్వరరావు, పశుసంవర్థక శాఖాధికారి ఏ.విద్యాసాగర్, మత్స్య శాఖాధికారి ఎ.నాగరాజు, జిల్లా కోఆపరేటివ్ ఆఫీసర్ సీహెచ్.శైలజ, ఆరోగ్యశ్రీ జిల్లా కో-ఆర్డినేటర్ జే.సుమన్, అటవీ శాఖాధికారి ఏవీఎస్ఆర్ కే.అప్పన, డీఎంహెచ్‌వో డా.ఎం.సుహాసిని, ఉద్యాన అధికారి పీ.బాలాజీకుమార్, ట్రెజరీ అధికారి రెహమాన్, గిరిజన సంక్షేమాధికారి రుక్మాంగదయ్య, సర్వే అండ్ లాండ్ రికార్డు అధికారి శ్రీనివాస్, దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం ఈవో భ్రమరాంభ, జిల్లా ఒకేషనల్ విద్యాధికారి బీ.సుధాకర్, ఇంటర్మీడియట్ రీజనల్ అధికారి పీ.రవికుమార్, జిల్లా సైనిక వెల్ఫేర్ ఆఫీసర్ డా.కళ్యాణవీణ, డీటీసీ ఎం.పురేంద్ర, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ జీ.వెంకటేశ్వర్లు, ఎలీయం కే.ప్రియంక, ఎన్ఎస్ఇ పీడీ జీ.మహేశ్వరరావు, డీఎస్వో మోహన్‌బాబు, నీటిపారుదల శాఖ ఇఇ పీవీ.కృష్ణరావు, ఆర్టీసీ ఆర్ఎం వై.దానం, జెడ్పీ సీఈవో జ్యోతిబసు, వీఎంసీ సీఈ ఎం.ప్రభాకర్, పంచాయతీరాజ్ ఇఇ వెంకటేశ్వరరావు, ఆయాశాఖాధికారులు, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందజేశారు.

22వ డివిజన్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

కృష్ణలంకలోని 22వ డివిజన్‌లోని వివిధ ప్రాంతాల్లో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. డివిజన్‌లోని ఎస్వీ రెడ్డి నగర పాలక సంస్థ ఉన్నత పాఠశాల, ఉర్దూ పాఠశాల, స్వర్గపూరి రోడ్డు, రైతు బజార్ వద్ద నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో స్థానిక కార్పొరేటర్ తాటిపర్తి కొండారెడ్డి పాల్గొని జాతీయ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పలువురు స్థానిక వైసీపీ నాయకులు, పాల్గొన్నారు.

సమాచార శాఖ ఉద్యోగులకు ఉత్తమ సేవా పురస్కారాలు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం నగరంలోని ఏఆర్ పోలీస్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డిల్లీరావు, జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ పీ.సంపత్‌కుమార్, సబ్ కలెక్టర్ అతిధి సింగ్‌లు సమాచార శాఖలో విధులు నిర్వర్తిస్తున్న అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రచారం చేయడంలో, ప్రముఖుల పర్యటనలు, సమావేశాలకు సంబంధించిన పత్రికా ప్రకటనలు, ఫోటోలు, వీడియో విజువల్స్‌ను ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు సకాలంలో అందించడంలో ఉత్తమ సేవలు అందిస్తున్న జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ఎస్వీ.మోహన్‌రావు, పబ్లిసిటి అసిస్టెంట్ ఫోటోగ్రాఫర్ వీవీ.ప్రసాద్, టైపిస్టు వై.గౌరిమహేష్, ఆఫీస్ సబార్డినేటర్ పీ.జ్యోతిప్రియలకు కలెక్టర్ ప్రశంసా పత్రాలను అందజేశారు.

ఎస్టీయూలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

విశాలాంధ్ర-విజయవాడ : ఎస్టీయూ విజయవాడలోని రాష్ట్ర కార్యాలయంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జెండా పండుగ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎస్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హెచ్.తిమ్మన జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ విజయవాడ నగర శాఖ అధ్యక్షులు కే.కిషోర్, సుందరం మాస్టారు, శివాజీ, ఆఫీస్ మేనేజర్ ఎస్. రాజారత్నం, దుర్గా ప్రసాద్, నవీన్, ఏఐఎస్ఎఫ్ నగర శాఖ అధ్యక్షులు ఎం.సాయికుమార్, భవన నిర్మాణ కార్మికులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా 77 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు పార్టీల నాయకులు, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు,అన్ని ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాల లు, ఇంకా పలు వార్డులలో జాతీయ జెండాను ఆవిష్కరించి, స్వాతంత్ర్య దినోత్సవ విశిష్టతను వివరించారు. ప్రభుత్వ విప్, స్థానిక శాసన సభ్యులు సామినేని ఉదయభాను, మాజీ ఎమ్మెల్యేలు నెట్టెం శ్రీ రఘురామ్,శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), మునిసిపల్ ఛైర్మెన్ రంగాపురం రాఘవేంద్ర, మాజీ మునిసిపల్ ఛైర్మెన్లు తన్నీరు నాగేశ్వరరావు, శ్రీరామ్ సుబ్బారావు, పలు వార్డుల కౌన్సిలర్లు, విప్ ఉదయభాను సతీమణి, విమాలాభాను ఫౌండేషన్ ఛైర్మన్ సామినేని విమలాభాను తదితరులు జాతీయ జెండాను ఎగురవేశారు. మునిసిపల్ కార్యాలయం, సి ఐ కార్యాలయం, పోలీస్ స్టేషన్, ఆర్ అండ్ బి, ఫైర్ స్టేషన్, సబ్ రిజిస్ట్రార్, పంచాయతీ రాజ్, జిల్లా పరిషత్ బాలుర, బాలికల పాఠశాలలు, తదితర చోట్ల ఆయా కార్యాలయాల సిబ్బంది జెండాను ఎగురవేశారు.

పశ్చిమలో వైసీపీకి ఎదురు దెబ్బ

- ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు జరుగుతున్న వేళ జనసేనలో భారీగా చేరికలు
- వైసీపీని వీడిన క్రియాశీలక కార్యకర్తలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): పశ్చిమ నియోజకవర్గంలో వైసీపీకి ఎదురుదెబ్బ తగిలింది. ఒకవైపు ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు అట్టహాసంగా జరుపుతుండగా.. మరోవైపు వైసీపీ ఆవిర్భావం నుంచి క్రియాశీలకంగా పనిచేసిన సీనియర్ కార్యకర్తలు జనసేనలో చేరారు. ఈ వ్యవహారం నియోజకవర్గంలో చర్చనీయాం శంగా మారింది. ముఖ్యంగా వైసీపీ నాయకులే ఈ పరిణామంపై విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే వైఖరి నచ్చకే చాలామంది పార్టీ వీడుతున్నారని సోషల్ మీడియాలో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైసీపీ నుండి జనసేనలో: పశ్చిమ నియోజకవర్గంలో వివిధ ప్రాంతాల నుండి వైసీపీ క్రియాశీలక కార్యకర్తలు జనసేన కండువ కప్పుకున్నారు. పశ్చిమ నియోజకవర్గంలోని వైసీపీ వ్యవహారం అంతా సాధారణంగానే కనిపిస్తున్నా.. సీనియర్ నాయకులలో మాత్రం తీవ్ర అసంతృప్తి ఆగ్రహం కనిపిస్తున్నాయి. పార్టీ ఆవిర్భావం నుంచి జగన్ వెంట నడిచి ఆర్థికంగా, సామాజి కంగా పార్టీకి అండదండలు అందించి పార్టీలో అధికారంలోకి వచ్చేందుకు తమవంతు కృషి చేశారు. వెలంపల్లి శ్రీనివాస్ తీరు నచ్చకే నియోజకవర్గంలోని వైసీపీ సీనియర్ నాయకులు జనసేన బాట పట్టారు. ఇటీవల కొంత మంది జనసేన పార్టీలో చేరితే వెలంపల్లిశ్రీనివాస్ జన్మదిన వేడుక రోజున మరి కొంత మంది నాయకులు వైసీపీని విడిచారు. వీరిలో యాకోబు, రాము, ఇసాక్, యేసయ్య, కుమారి, విమలమ్మ, సాయి, కుమార్, సూర్య, కోన సింహాచలం, దలవాయి చంటి, నందిని, దివ్యశ్రీ, శ్రీను, రాజు, తుపాకుల నాని, శ్రీకామణి ఇలా 50 మంది వరకు జనసేన చేరారు.ఈ సందర్భంగా జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పోతిన వెంకట మహేష్ మాట్లాడుతూ పవన్ కళ్యాన్ సిద్ధాంతాలు నచ్చి వైసీపీ నుండి జనసేనలో చేరినట్లు తెలిపారు. వెలంపల్లి శ్రీనివాస్ నియోజకవర్గ అభివృద్ధి గాలికివదిలేశారన్నారు. నాలుగేళ్లకు కేటీ రోడ్డుకు విముక్తి వచ్చిందన్నారు. జన్మదిన వేడుకలకు సభలు నిర్వహించడానికి సిగ్గుండాలన్నారు. కొత్తపేట లోని షేక్.రాజా ఆస్పత్రిని మిని సూపర్ స్పెషాలిటీ మార్చలేక పోయారన్నారు. గాంధీ విగ్రహం తీసేసి రోశయ్య కాంస్య విగ్రహం ఏర్పాటు చేశారని, రోశయ్య విగ్రహం ఏర్పాటు కోసం ఆర్యవైశ్యుల వద్ద దండిగా విరాళాలు వసూలు చేశారని ఆరోపించారు.

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

ఆనాటి స్వాతంత్ర్య ఉద్యమ వ్యతిరేకులకు
నేడు దేశాన్ని పాలించే హక్కు లేదు

విశాలాంధ్ర-ఇబ్రహీంపట్నం : బ్రిటిష్ పాలకుల సంకెళ్ళ నుండి మన దేశాన్ని విముక్తి చేసుకునేందుకు, వీరోచితంగా దీర్ఘకాలం పాటు మన దేశ ప్రజలు సాగించిన, స్వాతంత్ర్య పోరాట సంగ్రామంలో, ఏమాత్రం పాల్గొనకపోగా బ్రిటిష్ పాలకులకు తొత్తులుగా మోదీ దేశానికి ద్రోహం చేసిన ఆనాటి జనసంగ్, ఆర్ఎస్ఎస్ వీటి అనుబంధ మతోన్మాద శక్తులు, ఈనాడు బీజేపీ ముసుగులో ఉండి హిందూ మతోన్మాదాన్ని రెచ్చగొట్టి, అధికారాన్ని చేజిక్కించుకొని దేశాన్ని పాలించే హక్కు ఏ మాత్రం లేదని, సీపీఐ జిల్లా కార్యదర్శి సీహెచ్ కోటేశ్వరరావు తీవ్రంగా విమర్శించారు. 76వ దేశ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇబ్రహీంపట్నం సీపీఐ, ఏఐటీయూసీ కార్యాలయం వద్ద మంగళవారం ఉదయం జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని సీహెచ్ కోటేశ్వరరావు ప్రసంగించారు. ముందుగా జాతీయ జెండాను కోటేశ్వరరావు ఆవిష్కరించగా, సీపీఐ పతాకాన్ని నియోజకవర్గ కార్యదర్శి బుడ్డి రమేష్, ఏఐటీయూసీ జెండాను ఏఐటీయూసీ నియోజకవర్గ నాయకులు జి రాము వివిధ ప్రజాసంఘాల యూనియన్లకు సంబంధించిన జండాలను సీహెచ్ దుర్గా కోటేశ్వరరావు, షేక్ సుభాని, షేక్ అజీమ్, జి శ్రీనివాసరావు, ఎస్వి కృష్ణ లు ఎగురవేశారు. అనంతరం కోటేశ్వరరావు మాట్లాడుతూ, 9 సంవత్సరాలుగా దేశాన్ని పాలిస్తున్న బీజేపీ దేశ స్వాతంత్ర్య పోరాట సమయంలో శకునిపాత్ర వహించిన జనసంగ్, ఆర్ఎస్ఎస్ లేనని, వివరిస్తూ ఆనాటి విష సర్పాలే, ఈనాడు బీజేపీ ముసుగులో ఉండి సమాజాన్ని కాటు వేస్తున్నాయని అన్నారు. కుల, మత, భాష, ప్రాంత, జాతులు, తెగల మధ్య చిచ్చుపెట్టి హిందుత్వమ్ పేరున ఓట్లు గుంజుకుని, దేశ వినాశనగర పాలన సాగిస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. మణిపూర్, హర్యానాలలో జరుగుతున్న దారుణ మారణకాండ హత్యలు, హత్యాచారాలు మహిళలను వ్యవస్థలను చేసి నగ్నంగా ఊరేగించి బరితెగించి సమాజం తలదించుకునేటట్లు నడి బజారులో మానభంగాలు చేయడం చూస్తుంటే, ఇంకేం మాత్రం ఈ బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉండకూడదని, ఇకముందు కూడా రానివ్వకుండా ఈ స్వాతంత్ర్య దినోత్సవం రోజు ప్రతిజ్ఞ పూనాలని అన్నారు, ఈ కార్యక్రమానికి స్థానిక పెద్దలు మోహన్ రావు, రాజు, సీపీఐ వివిధ కార్మిక సంఘాల నాయకులు జమలయ్య మాణిక్యాలరావు, మల్లేశ్వరరావు, గోపి, కృష్ణ, తదితరులు నాయకత్వం వహించారు.

సీపీఐ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : పట్టణంలోని కోదాడ రోడ్డులోని సీపీఐ కార్యాలయంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. సీపీఐ జగ్గయ్యపేట పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు త్రివర్ణ పతాకాన్ని ఎగర వేశారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ భారతదేశంలో స్వాతంత్ర్య ఫలాలు ప్రతి ఒక్కరికి అందటం లేదని, అన్ని వ్యవస్థలను చిన్నాభిన్నం చేయడంతో ప్రజలు అన్ని రంగాలలో వెనుకబడి పోతున్నారని, ఇప్పటికే ప్రభుత్వ సంస్థలను ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు పోతుపాక వెంకటేశ్వర్లు, షేక్ అసదుల్లా, భోగ్యం నాగులు, మెటికల శ్రీనివాసరావు, ఏఐటీయూసీ నాయకులు నీలకంఠం ప్రసాద్, మస్తాన్, ఏపూరి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఐసాక్‌కు ప్రతిభ పురస్కార్ అవార్డు

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : ఎన్టీఆర్ జిల్లా క్రీడాపాధికార సంస్థ (డీఎస్ఏ) బాక్సింగ్ కోచ్ పత్తి ఐసాక్ కు స్వాతంత్ర దినోత్సవ ప్రతిభా పురస్కార అవార్డ్ లభించింది. విజయవాడలోని ఆర్మ్డ్ రిజర్వ్ గ్రౌండ్లో మంగళవారం నిర్వహించిన 77వ స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ ఢిల్లీరావు చేతుల మీదగా అవార్డును అందుకున్నాడు. జాతీయ అంతర్జాతీయ బాక్సింగ్ క్రీడాకారులను తయారు చేయడంలోనూ, ఇటీవల రాష్ట్రంలో నిర్వహించిన సీఎం కప్ టోర్నీకి చైర్మన్గా వ్యవహరించి సమర్థవంతంగా నిర్వహించినందుకు ఈ పురస్కారానికి ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఐసాక్ ను ఎన్టీఆర్ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ సీఈఓ యు శ్రీనివాసరావు, చీఫ్ కోచ్ ఎస్ ఏ అజీజ్ లు అభినందించారు.

పోలీస్ కమిషనర్ కార్యాలయంలో స్వాతంత్రం

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): విజయవాడ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవం వేడులు ఘనంగా జరిగాయి. జాతీయ పతాకాన్ని ఎన్టీఆర్ జిల్లా సీపీ కాంతి రాణా ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. నగర ప్రజలకు, విధులు నిర్వహిస్తున్న అధికారులకు, సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీసీపీలు అజిత వేజెండ్ల, మోకా సత్తిబాబు, సిఎస్‌డబ్ల్యూ ఏడీసీపీలు ఏబీటీఎస్ ఉదయరాణి, బి.రామకృష్ణ, స్పెషల్ బ్రాంచ్ ఏడీసీపీ సిహెచ్.లక్ష్మీపతి, ఏడీసీపలు, ఏసీపీలు తదితర అధికారులు పాల్గొన్నారు.

చేపల మార్కెట్లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడ వన్ టౌన్ లోని కొత్తపేట చేపల మార్కెట్ లో మంగళవారం 77వ స్వాతంత్ర్య దినోత్సవం చాలా ఘనంగా నిర్వహించారు. ది డ్రై ఫిష్ మర్చంట్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో సయ్యద్ ఉమర్ పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. మార్కెట్ లోని వ్యాపారులు, కస్టమర్లు, నగర ప్రజలకు సయ్యద్ ఉమర్, అసోసియేషన్ నాయకులు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సయ్యద్ ఉమర్ మాట్లాడుతూ నాడు దేశ స్వాతంత్ర్యం కోసం వేలాదిమంది అనేక త్యాగాలు చేశారని, ఆత్మబలిదానాలు చేశారని కొనియాడారు. వారి త్యాగాల ఫలితంగా నేడు మనం స్వేచ్ఛగా జీవించగలుగుతున్నామని చెప్పారు. ప్రతి ఒక్కరూ దేశాన్ని గౌరవిస్తూ సాటివారితో కలిసిమెలిసి సంతోషంగా జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు సయ్యద్ గఫర్, సలహాదారుడు. షైక్ హనీఫ్,కొట్టు రమణ, మాజీ అధ్యక్షుడు ఇస్మాయిల్, సెక్రటరీ రఫీఖాన్ ఉపాధ్యక్షుడు సిరాజుద్దీన్, కోటేశ్వరరావు, జగన్, అచ్చుతరావు, అసోసియేషన్ సభ్యులు వ్యాపారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఠాగూర్ గ్రంథాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర- విజయవాడ ఎడ్యుకేషన్ : నగరంలోని ఠాగూర్ స్మారక గ్రంథాలయం లో భారత దేశ స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ తిప్పరమల్లి జమలపూర్ణమ్మ, కార్యదర్శి వేములపల్లి రవికుమార్ ముఖ్య అతిథులుగా విచ్చేసి జాతీయ పతాకం ఆవిష్కరించారు. గాంధీజీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. జాతీయ గీతం జనగణమన తో కార్యక్రమానికి ముగింపు పలికారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, గ్రంథాలయ అధికారిణి కె. రమాదేవి, సిబ్బంది జీ.ఉమ రాణి, వై.ధన లక్ష్మి, డి.రమేష్, కే.రాంబాబు, కుమార్ పాల్గొన్నారు.

క్రైస్ట్ ది కింగ్‌లో..

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : క్రీస్తురాజపురంలోని క్రైస్ట్ ది కింగ్ స్కూల్ నందు 77 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా మంగళవారం జరిగాయి. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఫాదర్ దామల విజయ కుమార్ జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఎగరవేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా యూకేజీ చిన్నారులు వివిధ వేషధారణలతో ఎంతో ఆకర్షించాయి విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్. ఎం ప్రకాష్ , వైస్ ప్రిన్సిపల్ పుష్ప , ఉపాధ్యాయులు, స్కూల్ సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

నున్న పాల సమితిలో ...

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్: విజయవాడ రూరల్ మండలం నున్నలో పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. పాల సమితి అధ్యక్షులు బొంతు శ్రీనివాస రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం స్వాతంత్ర్య దినోత్సవం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సంఘం డైరెక్టర్లు, పాల రైతులు పాల్గొన్నారు.

నున్న హైస్కూల్‌లో...

నున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వజ్రాల భూపాల్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులు పలు దేశభక్తి గీతాలను ఆలపించారు. అలాగే పలువురు కళాప్రదర్శనలు ఇచ్చారు. ఆ తర్వాత పలు పోటీలలో గెలుపొందిన వారికి అతిథులు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో సెకండ్ హెచ్ఎం సూరపనేని రవిప్రసాద్, స్టాఫ్ సెక్రెటరీ పట్నాల నాగేశ్వర రావు, తల్లిదండ్రుల కమిటీ సభ్యుడు గద్దం కుమార్ పాల్గొన్నారు.

పీపుల్స్ మ్యాక్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ నూతన శాఖ ప్రారంభం

విశాలాంధ్ర విజయవాడ (లబ్బీపేట) : పీపుల్స్ మ్యాక్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ విజయవాడలో ఏర్పాటు చేసిన నూతన శాఖను పాపులర్ షూ మార్ట్ ఎండి చుక్కపల్లి అరుణ్ కుమార్ అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భముగా అరుణ్ కుమార్ మాట్లాడుతూ, తాను ఫౌండర్ చైర్మన్ గా ప్రారంభించిన ఈ సొసైటీ 10 సంవత్సరాలు పూర్తి చేసుకుని దినదినాభివృద్ధి చెందుతూ 220 కోట్ల టర్నోవర్ తో ముందుకు సాగడం తనకెంతో సంతోషాన్ని కలిగిస్తోందని, ఈ సొసైటీ ఇదే విధంగా ముందుకు సాగుతూ సమాజంలోని బడుగు వర్గాల ప్రజలకు చేయూతనివ్వాలని కోరారు. ఈ కార్యక్రమానికిబత్తుల సాంబశివరావు, శ్రీ నీలం పవన్ కుమార్, శ్రీ అరవపల్లి యుగంధర్, శ్రీ తలంకి సాంబశివరావు, ఉప్పలపాటి శ్రీనివాస్ గౌరవ అతిథులుగా హాజరై వారి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంతోపాటు సొసైటీ చైర్మన్ ఎ. ఎల్లారావు , ట్రెజరర్ శ్రీమతి ఎ.జ్యోత్స్న , సి.ఇ.ఓ. శ్రీ కె. కార్తీక్, డైరెక్టర్లు, సిబ్బంది పాల్గొని 77 వ స్వాతంత్ర్య దినోత్సవ పండుగ సందర్భముగా జెండా వందనం చేశారు.

ఆర్ఐ జనార్ధనరావుకు ప్రతిభా పురస్కారం

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : పెనుగంచిప్రోలు మండల తహసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ మరియు మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా పనిచేయుచున్న దూడకా జనార్దన రావు కు 77వ సం. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా నందిగామ రెవిన్యూ డివిజన్ అధికారి డి.రవీంద్ర బాబు నుండి ప్రతిభ పురష్కర%శీ% మంగళవారం అందుకున్నారు. పెనుగంచిప్రోలు తహసీల్దార్ వారి కార్యాలయం నుంచి ప్రతిభా పురస్కర%శీ% పొందిన డి.జనార్ధన రావు న్న పనిచేసే ఉద్యోగులకు ఎప్పుడు గుర్తింపు ఉంటుంది అని మండల తహసీల్దార్ కె.లక్ష్మి కల్యాణి అభినందించారు..

వాడవాడలా త్రివర్ణ పతాక ఆవిష్కరణలు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేటలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం పలుచోట్ల వేడుకలు నిర్వహించారు. మండలపరిషత్తు కార్యాలయంలో ఎంపీపీ పి.మెర్సీ వనజాక్షి, పంచాయతీ కార్యాలయంలో సర్పంచి ఎస్.నాగమల్లేశ్వరి పతాకావిష్కరణలు చేశారు. స్థానిక గాంధీబొమ్మ కూడలిలో కాంగ్రెస్, జనసేన పార్టీల నేతలు విడివిడిగా వేడుకలు నిర్వహించారు. పలు గ్రామాల్లో ఆయా గ్రామ సర్పంచులు పతాకావిష్కరణ చేయగా, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. విద్యాలయాల్లో ఈ సందర్భంగా చిన్నారులు దేశభక్తిని చాటే వేషధారణలతో అలరించారు.

ఘనంగా 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-గుడివాడ : 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పట్టణంలో వాడవాడలా త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. చిన్నారులు త్రివర్ణపతకాలు చేతబూని సందడి చేశారు. మంగళవారం పట్టణంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో పద్మావతి జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో ప్రతి వ్యక్తి తమ విధులు సక్రమంగా నిర్వహించాలని పౌరులు తమ కర్తవ్యాన్ని సక్రమంగా నేరవేర్చిన రోజు దేశం ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రైల్వే జిల్లా పోలీసు సూపరింటెండెంట్ కార్యాలయంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా రైల్వే ఎస్పీ రాహుల్ దేవ్ సింగ్ (ఐపిఎస్) విచ్చేసి జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందన సమర్పణ చేశారు. ఆయన మాట్లాడుతూ ఈనాటి స్వాతంత్ర్యము ఎందరో త్యాగధనుల ఫలమని ఈ స్వాతంత్ర్య ఫలములు అందరికీ చేరుటకు తద్వారా దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించుటకు మన వంతు ప్రయత్నమును నిబద్ధతతో చేయాలన్నారు. చట్ట అమలును పరిరక్షణలో మరింత జాగరూకతతో వ్యవహరించాలని సిబ్బందికి ఉద్బోధించారు. అనంతరం విధినిర్వహణలో ప్రతిభ కనబర్చిన అధికారులకు సేవా పతకము,ఉత్తమ సేవా పథకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్‌లో...

విజయవాడ రైల్వేస్టేషన్‌లో స్టేషన్ డైరెక్టర్ స్టేషన్ డైరెక్టర్ పి.బి.ఎస్.ప్రసాద్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రైల్వే సిబ్బంది, లైసెన్స్ పోర్టర్లు పాల్గొన్నారు.

రైల్వే యూనియన్,సంఘ కార్యాలయాల్లో...

మజ్దూర్ యూనియన్ కార్యాలయంలో డివిజనల్ సెక్రటరీ లీల నేతృత్వంలో జెండాను ఎగురవేశారు. ఎంప్లాయిస్ సంఘ కార్యాలయంలో డివిజనల్ సెక్రటరీ ఆమంచి సత్యనారాయణ నేతృత్వంలో జెండాను ఆవిష్కరించారు. ఎస్సీ,ఎస్టీ రైల్వే ఎంప్లాయిస్ జోనల్ సెక్రటరీ జి.పాపారావు ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ బొమ్మకు పూలమాల వేసి నివాళు లర్పించారు.

రైల్వే ఇనిస్టిట్యూట్‌లో...

విజయవాడ రైల్వే ఇనిస్టిట్యూట్‌లో సీనియర్ సిటిజన్‌తో జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులతో పాటు మేనేజర్ జోసఫ్,సంజయ్,రత్నరాజు,రమా, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

గుడివాడలో...

77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పట్టణంలో వాడవాడలా త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. చిన్నారులు త్రివర్ణపతకాలు చేతబూని సందడి చేశారు. మంగళవారం పట్టణంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో పద్మావతి జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో ప్రతి వ్యక్తి తమ విధులు సక్రమంగా నిర్వహించాలని పౌరులు తమ కర్తవ్యాన్ని సక్రమంగా నేరవేర్చిన రోజు దేశం ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గుడివాడ కమిషనర్ మురళీకృష్ణకు ఉత్తమ పురస్కారం

77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా మంగళవారం గుడివాడ మున్సిపల్ కమిషనర్‌గా ఉత్తమ సేవలు అందించినందుకు వి.మురళీకృష్ణకు మెరిట్ సర్టిఫికెట్‌ను కృష్ణాజిల్లా ఇంచార్జ్ మంత్రి ఆర్.కె రోజా చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా కలెక్టర్ రాజాబాబు కృష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్ అపరాజిత సింగ్, జిల్లా ఎస్పీ జాషువా తదితరులు పాల్గొన్నారు.

గుడివాడ ఆర్‌డివో పద్మావతికి ఉత్తమ సేవా పురస్కారం

విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన గుడివాడ రెవిన్యూ డివిజనల్ అధికారిని పద్మావతి మంగళవారం జిల్లా కలెక్టరేట్లో జరిగిన 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ రాజాబాబు, ఇంచార్జ్ మంత్రి రోజా ఉత్తమ సేవా పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆర్డీవోను పలు అభినందించారు.

డీఎస్పీ శ్రీకాంత్‌కు ఉత్తమ సేవ అవార్డు

77వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని గుడివాడలో ఉత్తమ సేవలు అందిచిన డియస్‌పి పి.శ్రీకాంత్‌కు జిల్లా ఎస్‌పి పి.జాషువా, జిల్లా ఇన్చార్జ్ మంత్రి రోజాల చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారాన్ని మంగళవారం జిల్లా కలెక్టరేట్ వద్ద జరిగిన కార్యక్రమంలో అందుకున్నారు.

2టౌన్ సిఐ తులసీధర్‌కు ఉత్తమ సేవా అవార్డు

77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా కృష్ణాజిల్లాలో ఉత్తమ సేవలు అందించినందుకు 2టౌన్ సిఐ తులసిధర్‌కు మెరిట్ సర్టిఫికెట్‌ను కృష్ణాజిల్లా ఇంచార్జ్ మంత్రి ఆర్కే రోజా చేతుల మీదుగా జిల్లా ఎస్పీ జాషువా అందజేశారు.

ఫైర్ అఫిసర్ అంజనేయులకు ఉత్తమ సేవా అవార్డు

విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకు కృష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్ అపరాజిత సింగ్, డిఆర్‌ఓ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ఉఉత్తమ సేవా అవార్డును గుడివాడ ఫైర్ ఆఫీసర్ ఆంజనేయులు అందుకున్నారు.

బెజవాడ రాజారావు హైస్కూల్‌లో స్వాతంత్ర వేడుకలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): బెజవాడ రాజారావు హైస్కూల్‌లో స్వాతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. జాతీయ పతకాన్ని స్కూల్ కరస్పాండెంట్ బెజవాడ రాజారావు ఆవిష్కరించి గౌరవ వందం చేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ బెజవాడ శ్యామ్ ప్రకాష్, ప్రిన్సిపాల్ కేఎల్.ప్రసన్న, విశ్రాంత ఉధానోపాధ్యాయులు సుబ్బారాయుడు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇండియన్ ఆర్మీ నుంచి అమెజానియన్‌గా మారిన రాజ్‌దీప్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): సైనిక అనుభవజ్ఞుల కోసం దృఢమైన నిర్మాణం, అంకితమైన కార్యక్రమం ద్వారా అమెజాన్ వారిని స్వాగతించి, విజయవంతమైన కార్పొరేట్ కెరీర్‌కి సజావుగా కొనసాగించేందుకు వారికి సహాయపడుతోంది. స్థితిస్థాపకత, పరివర్తనలకు వాస్తవ రూపాన్ని కలిగిన రాజ్‌దీప్ అద్భుతమైన ప్రయాణం, సాయుధ దళాల నుంచి అమెజాన్ కార్పొరేట్ గదులకు మారడాన్ని, మన సమయాన్ని నిర్వచించే అనుకూలత, నాయకత్వ స్ఫూర్తిని కలిగి ఉంటుంది. సెప్టెంబరు 2012లో ప్రారంభమైన రాజ్‌దీప్ అసాధారణమైన విన్యాసాలతో ఒక దశాబ్దం పాటు ప్రయాణం చేశారు. పదాతిదళ బెటాలియన్‌లో భాగంగా కార్గిల్ యుద్ధ సమయంలో తమ పరాక్రమాన్ని చూపించి ప్రశంసలు అందుకున్నారు. అమెజాన్ ఇండియాలో రాజ్‌దీప్ బాధ్యతలు స్వీకరించడంతో కొత్త యుగం ప్రారంభమైంది. అక్టోబర్ 2022లో ప్రోగ్రామ్ మేనేజర్‌గా వరల్డ్‌వైడ్ ప్రైసింగ్ కింద కాంపిటీటర్ మానిటరింగ్ టీమ్‌లో చేరి, అంతర్జాతీయ అమెజాన్ మార్కెట్‌ప్లేస్‌లలో ప్రైసింగ్ ఆటోమేషన్ ప్రోగ్రామ్‌లను పర్యవేక్షించే బాధ్యతను ఆయన చేపట్టారు.

స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుందాం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సుసంపన్నమైన, సార్వభౌమ భారతదేశం కోసం నిస్వార్థంగా పోరాడిన మన దేశ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుందామని ఎన్‌ఎస్‌ఈ ఎండీ అండ్ సీఈవో ఆశిష్‌కుమార్ చౌహాన్ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ప్రముఖ ప్రపంచ ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా, మహోన్నతమైన భారతదేశ స్ఫూర్తిని ప్రతిధ్వనిస్తూ, పరివర్తన, వృద్ధి, అభివృద్ధి యొక్క శిఖరంపై నిలబడి ఉన్నాం. క్యాపిటల్ మార్కెట్ నిర్మాణం, దేశ నిర్మాణం, ఉద్యోగాల కల్పనకు ఉత్ప్రేరకంగా ఉండటంపై ఎన్‌ఎస్‌ఈ దృష్టి సారించింది. పెట్టుబడిదారులకు సాధికారత కల్పించే దిశగా తన నిరంతర ప్రయత్నాలను కొనసాగిస్తోంది. దేశ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు' అని పేర్కొన్నారు.

పేద విద్యార్థుల కుచెక్కులు

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : కెనరా బ్యాంక్ వారి ఆ ధ్వర్యం లో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో మెరిట్ పేద విద్యార్థులకు చెక్కుల అందజేత, పెనుగంచిప్రోలు మండలం లోని అనిగండ్లపాడుగ్రామం లో కెనరా బ్యాంకు వారి ఆధ్వర్యంలో "కెనరా విద్యా జ్యోతి స్కీమ్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ" (సి ఎస్ ఆర్) మెరిట్ పేద విద్యార్థులకు ఐదో తరగతి నుండి పదోవ తరగతి వరకు అనిగండ్లపాడు జిల్లా పరిషత్ హై స్కూల్లో 2500 నుండి 5000 వరకు చెక్కులను మంగళవారం అందజేయడం జరిగినది . ఈ కార్యక్రమంలో స్కూలు యాజమాన్యం బ్యాంకు మేనేజర్, జి. అనిల్ కుమార్, అసిస్టెంట్ మేనేజర్ బి గోపీనాథ్ కరిముల్లా షా పాల్గొన్నారు . అనంతరం స్కూలు యాజమాన్యం కెనరా బ్యాంక్ మేనేజర్, జి. అనిల్ కుమార్, ను సత్కరించటం జరిగినది. గ్రామ పెద్దలు, మరియు విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

వీఎంసీలో ఘనంగా స్వాత్రంత్ర్య దినోత్సవ వేడుకలు

నగర పాలక సంస్థ జెండాను అవిష్కరించిన కమిషనర్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : భారతదేశ 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో నగర మేయర్ ఆర్.భాగ్యలక్ష్మి, కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, డిప్యూటి మేయర్లు బెల్లం దుర్గ, అవుతు శ్రీశైలజారెడ్డి గాంధీజీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. నగర మేయర్ జాతీయ పతాకాన్ని, నగర పాలక సంస్థ జెండాను కమిషనర్ ఆవిష్కరించారు. అనంతరం ఎన్‌సీసీ విద్యార్థుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్ర్యం కోసం ప్రాణ త్యాగాలు చేసిన ఎందరో మహానీయులు, స్వాతంత్ర్య సమయోధులను స్మరించుకుంటూ దేశానికి వారు చేసిన త్యాగాలను నేటి యువతకు తెలియజేసేలా, ప్రజల్లో దేశ భక్తిని, స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తిని కలిగించే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నగరంలోని కాలువలను పరిశుభ్రంగా మార్చేందుకు, దిగువ ప్రాంతాల ప్రజల జీవితాలను రక్షించేందుకు, నగర ప్రజలందరూ ఈ మిషన్‌లో బాధ్యతాయుతంగా పాల్గొనాలన్నారు. రానున్న రోజుల్లో వీఎంసీ పర్యాటక ప్రదేశాలుగా కాలవల్లో ఈ బోటింగ్‌ను అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. అనంతరం నగర పాలక సంస్థలో విధి నిర్వహణలో ఉత్తమ సేవలందించిన 101 మంది అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వీఎంసీ వైసీపీ, సీపీఎం ఫ్లోర్ లీడర్లు వెంకట సత్యనారాయణ, బీ.సత్యబాబు, పలువురు కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, అదనపు కమిషనర్ కేవీ.సత్యవతి, ఇతర విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సమరయోధుల స్ఫూర్తితో పనిచేద్దాం

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : సాతంత్ర్య ఫలాలు మనకందించిన సమరయోధులు స్ఫూర్తితో జాతీయ సమగ్రత, భారతదేశ సర్వతోముఖాభివృద్ధికి ఐక్యంగా సేవలందిద్దామని విజయవాడ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షులు కొనకళ్ల విద్యాధరరావు పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చాంబర్ కార్యాలయం వద్ద జాతీయ పతాన్ని ఆయన ఆవిష్కరించారు. ముందుగా జాతిపిత గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల ఫలితంగా మనకు స్వాతంత్ర్యం లభించిందన్నారు. భారతదేశ ఔన్నత్యాన్ని చాటే విధంగా జాతీయ సమైక్యత, సమగ్రత, దేశాభివృద్ధికి అందరం కంకణబద్ధులం కావాలని పిలుపు నిచ్చారు. ఈ వేడుకల్లో చాంబర్ ప్రతినిధు లు పొన్నూరి రామకుమార్, మద్దాలి సుధాకర్, పి.ఎస్.ఎల్.

ఘనంగా 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-ఎ కొండూరు: మండల కేంద్రమైన ఎ కొండూరు తాహాసిల్దార్ కార్యాలయం మండల ప్రజా పరిషత్ కార్యాలయం పోలీస్ స్టేషన్ లో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను తాహాసిల్దార్ వెంకటేశ్వర్లు ఎంపీడీవో రవికాంత్ ఎస్సై అర్ అంకారావు త్రివర్ణ పథకాన్ని ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు అదేవిధంగా మండలంలో చీమలపాడు రామచంద్రాపురం కృష్ణారావు పాలెం చైతన్య నగర్ ఎ కొండూరు గృమ తండా పెద్ద తండా కంభంపాడు గొల్లమందల గొల్లమందల తండా మాధవరం పోలిశెట్టిపాడు జిళ్ళకుంట గ్రామాలలో సర్పంచులు ఎంపీటీసీలు పంచాయితీ కార్యదర్శులు సచివాలయ ప్రాంగణంలో జండా పండగను ఘనంగా నిర్వహించారు మండల పరిషత్ కార్యాలయంలో జడ్పిటిసి బి.గనియ నాగలక్ష్మి ఎంపీపీ కాలసాని నాగలక్ష్మి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా జిల్లా పరిషత్ పాఠశాలలు పిఎసిఎస్ భవనాలు లు గ్రంథాలయం తోపాటు తదితర ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ప్రైవేటు పాఠశాలలను స్వచ్ఛంద సేవా సంస్థల్లోనూ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కూడా జెండా పండుగను ఘనంగా నిర్వహించరు

వీరులపాడు మండలంలో ...

77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను వీరులపాడు మండలంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో, గ్రామ పంచాయతీలలో, సచివాలయాల్లో, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో జెండా వందనం కార్యక్రమం నిర్వహించి మిఠాయిలు పంచారు. వీరులపాడు పోలీస్ స్టేషన్ నందు ఎస్సై మహాలక్ష్ముడు జెండా వందనం చేశారు.మండల అభివృద్ధి కార్యాలయం వద్ద స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జాతిపిత మహాత్మా గాంధీ, జాతీయ నాయకుల చిత్రపటాలకు నివాళులర్పించి, జాతీయ జెండాను ఎగరవేసి,జాతీయ సమైక్యతకు అందరం కట్టుబడి ఉండాలని విద్యార్థులతో కలిసి మండల ఎంపీపీ కోటేరు లక్ష్మి ప్రమాణం చేయించారు. జుజ్జూరు గ్రామంలో వీరులపాడు మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గోపిశెట్టి వరప్రసాద్ జెండ వందన కార్యక్రమం నిర్వహించారు. జుజ్జూరు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్షలలో ప్రతి తరగతికి ప్రథమ, ద్వితీయ స్థానాలు పొందిన విద్యార్థులకు నగదు, మెడల్స్ బహుకరించారు. జుజ్జూరు గ్రామంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి జెండా వందన కార్యక్రమం నిర్వహించారు.

పెనుగంచిప్రోలులో...

పెనుగంచిప్రోలు మండలం లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం లో శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానంవద్ద ఆలయ చైర్మన్ ఇంజం. కేశవరావు, మండలపరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి. మార్కాపూడి. గాంధి.పంచాయతి కార్యాలయం లో సర్పంచ్. వేల్పుల. పద్మకుమారి. సొసైటీ లో గింజుపల్లి. నరసింహారావు, మండల సమై ఖ్యకార్యాలయం లో అధ్యక్షురాలు. కాకాని. పద్మ, తహసీల్దార్ కార్యాలయం లో జెడ్ పి టి సి. ఊట్ల. నాగమ ణి.ప్రభుత్వ పాఠశాల ల్లో పోలీస్ స్టేషన్ లో వివిధ ప్రభుత్వ కార్యాలయం లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అలాగే తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో చింతల. సీతారామయ్య, వై ఎస్ ఆర్ పార్టీ ఆధ్వర్యంలో ఊట్ల. నాగేశ్వర రావు త్రివర్ణ ప్రతాకాలు ఎగురవేసి చిన్నారు లకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తిరుపతమ్మ ఆలయ వద్ద చుట్టూ పచ్చదనం ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటి పెంచి పెద్ద చేసే బాధ్యత చేపట్టాలిఅని ఆలయ కార్యనిర్వహణాధికారి. కె. రమేష్ నాయు డు అన్నారు. శ్రీ అమ్మవారి దేవస్థానం నందు ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. స్వాతంత్ర్య వేడుకలు అనంతరం దేవస్థానం ప్రాంగణంలో దేవత వృక్షములు కదంబము,పొగడ మరియు ఇతర వృక్షరాజులను దేవస్థానం ప్రాంగణంలోఆలయ కార్యనిర్వహణాధికారి. కె.రమేష్ నాయుడు మరియు ధర్మకర్తల మండలి చైర్మన్ ఇంజం.చెన్నకేశవ రావు ధర్మకర్తల మండలి సభ్యులు దేవస్థానం సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

చల్లపల్లిలో...

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ.. ప్రవేటు విద్యాసంస్థల్లో, పంచాయతీ కార్యాలయాల్లో వేడుకలు జరిగాయి. చల్లపల్లి తహసీల్దార్ కె.గోపాలకృష్ణ, ఎంపీపీ కోట విజయ రాధిక, జడ్పీటీసీ రాజులపాటి కళ్యాణి, సీఐ బి.భీమేశ్వర రవికుమార్, ఎస్ఐ సిహెచ్. చిన్నబాబు, ఏవో జి.సాయిసింధు, ఎమ్మీవో పి.వెంకటేశ్వరరావు, సర్పంచ్. పైడిపాముల కృష్ణకుమారి, ఉపసర్పంచ్ ముమ్మనేని నాని, సొసైటీ చైర్పర్సన్ పాగోలు ఫణి తదితరులు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. జాతిపిత మహాత్మా గాంధీ స్మృతివనంలో, జాతీయపతాక రూపశిల్పి పింగళి వెంకయ్య విగ్రహాలకు సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, కార్యదర్శి పివి. మాధవేంద్రరావులు నివాళులు అర్పించారు. మండల పరిషత్ ప్రాంగణంలోని గాంధీజీ విగ్రహానికి ఎంపీపీ, ఎంపీడీవో, అధికారులు నివాళులు అర్పించారు. బస్టాండ్ సెంటర్లోని ఆటోస్టాండ్ వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో, రిజిస్ట్రార్ కార్యాలయ సమీపంలో చల్లపల్లి టూ వీలర్ మెకానిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. వార్డు సభ్యుడు అంబటి భువనేశ్వరరావు జేబీ పాఠశాలలో చిన్నారులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీవో సిహెచ్. చినరాట్నాలు, ఈవోఆర్డీ బూరేపల్లి అశోక్, ఏఈ బి.శ్రీనివాసరావు, ఎంపీటీసీలు మాలెంపాటి శ్రీనివాసరావు, రాజులపాటి అంకమ్మ, షేక్ నబీఘోరి తదితరులు పాల్గొన్నారు. గ్రామాల్లో సర్పంచ్లు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. చల్లపల్లి విజయా అకాడమీలో పంద్రాగస్టు వేడుకలు ఘనంగా జరిగాయి. చిన్నారులు జాతీయ నాయకుల వేషధారణలతో అలరించారు. కరస్పాండెంట్ గొర్రెపాటి చంద్రశేఖరరావు, ప్రిన్సిపాల్ నాగళ్ల భీమారావు, గొర్రెపాటి వెంకట రామకృష్ణ, వేమూరి విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. పాగోలు ఎన్టీఆర్ మోడల్ స్కూల్లో, చల్లపల్లి పబ్లికస్కూల్, మదర్ థెరిస్సా పాఠశాల తదితర విద్యాసంస్థల్లో వేడుకలు ఘనంగా జరుగ్గా, విద్యార్థినీ, విద్యార్థులు దేశనాయకుల వేషధారణలతో అలరించారు.

మొవ్వ మండలంలో వాడవాడలా రెపరెపలాడిన జాతీయ పతాకం

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలోని 21 గ్రామపంచాయతీలలో, సచివాలయాల కార్యాలయాల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా మంగళవారం జాతీయ పతాకాన్ని ఎగురవేసి స్వీట్లు పంపిణీ చేశారు. జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య జన్మ స్థలమైన భట్ల పెనుమర్రు గ్రామంలో సర్పంచ్ మట్టా ఇందిరపతాకాన్ని ఎగరవేశారు. మొవ్వ న్యాయస్థానంలో న్యాయమూర్తిపి. రాజన్‌ఉదయ్.ప్రకాష్ జెండా ఎగురువేగా పర్యవేక్షకులు పి.వి శివయ్య,న్యాయవాదులు, సిబ్బంది పలువురు పాల్గొన్నారు. పిఎస్ తెలుగు విశ్వవిద్యాలయం కూచిపూడి నాట్య కళాపీఠంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రి, శ్రీ సిద్దేంద్ర యోగి దేవాలయం వద్ద భాగవతమేళ ఆధ్వర్యంలో నాట్యాచార్య డాక్టర్ వేదాంతం రాధేశ్యాం, హైస్కూల్లో హెచ్ఎం ఎస్ఎస్ సాయికుమార్ ఆధ్వర్యంలోజడ్పిటిసి రాజులపాటి పార్వతి, ఎంపీపీ కొండేటి ఇందిర, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై డి సందీప్, తహసిల్దార్ కార్యాలయంలో ఎస్సై డి సందీప్ జెండా పండుగ వేడుకలు నిర్వహించారు..